జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయాలి

– డీఈవో వెంకటేశ్వరచారి

మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వరచారి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 8 : ఈ నెల 18, 19, 20 తేదీల్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, డిసెంబర్ 4 నుంచి జరిగే జాతీయ సాధన సర్వేను విజయవంతం చేయాలని డీఈవో వెంకటేశ్వరచారి ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల హెచ్ఎంలతో విద్యాశిక్షణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ సాధన సర్వేలో అన్ని పాఠశాలల వారు ఉత్సాహంగా పాల్గొని సహాయ సహకారాలు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా అడకమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, మాధవరావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

గిరిజనులకే టెండర్లు ఇవ్వాలి

ధర్నా చేస్తున్న కాంట్రాక్టర్లు

పాల్వంచ, నవంబర్ 8 : కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత గ్రామాలకు చెందిన గిరిజనులకే బూడిద సేల్ టెండర్లు ఇవ్వాలని శుక్రవారం కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో గిరిజనులు ఆందోళన చేశారు. భట్టు రవి, పాషా, కృష్ణ, వీరన్న, వేణు, జవహర్, అశోక్, కిషోర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్

నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

పాల్వంచ, నవంబర్ 8 : టీఆర్ఎస్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాల్వంచలోని కేటీపీఎస్ ఏడోదశలో పనిచేస్తున్న చారుగుండ్ల రమేష్ శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, ఆర్టిజన్స్ సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పోరాటం చేస్తామని తెలిపారు. కోడూరి ప్రకాష్, కేవీ జాన్సన్, కమలాకర్, యూసుఫ్, అజిజ్, ప్రభాకర్, జెన్కో కంపెనీ అధ్యక్షుడు రఘోత్తం, రాంబాబు, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 8 : కార్మికుల సమస్యలు తీర్చకుండా సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు ఉత్సవాలు ఎందుకు జరుపుకుంటున్నారని, కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. కొత్తగూడెంలో శుక్రవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, భూక్యా రమేష్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన హెడ్డాఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. పుట్టినరోజు పేరుతో సీఎం రూ.కోట్లు ఖర్చు చేసే బదులు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కడుపులు నింపాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లిక్కి బాలరాజు, శ్యాం, భాస్కర్, సక్రాం, కిషన్, ప్రభాకర్, లెనిన్, రమేష్, సంజీవ్, నాగరాజు, సంపత్, అష్జల్, గిరి పాల్గొన్నారు.

యోగాతో మానసిక దృఢత్వం

– ఎస్పీ రోహిత్ రాజు

యోగా తరగతుల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 8 : యోగా శారీరక రుగ్మతలను దూరం చేయడంతోపాటు, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధుల్లో నిమగ్నమై ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించేలా ప్రతి శుక్రవారం యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా, ధ్యానం వంటి వ్యాయామాలను అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతత ఏర్పడి చురుగ్గా పని చేయవచ్చని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ ఆరోగ్య భద్రత కోసం ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నర్సింహారావు, కృష్ణారావు, సివిల్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, నవంబర్ 8: మండలంలోని గండుగులపల్లిలో జీసీసీ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. జీసీసీ మేనేజర్ పాపారావు, మండల వ్యవసాయాధికారి శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈవో దీప్తి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అంకంపాలెం ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

దమ్మపేట, నవంబర్ 8: మండలంలోని మల్లారం గ్రామంలో వారం రోజులుగా కొనసాగుతున్న అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమ ముఖ్య అతిథి, తెలంగాణ ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్‌పాం రైతుల అభివృద్ధికి, ఆయిల్ దిగుబడికి ఆయిల్‌ఫెడ్ చేస్తున్న కృషిని వివరించారు. ఆయిల్‌ఫెడ్ డీఈ బాలకృష్ణ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జి.హేమంత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు ఎం.రాంప్రసాద్, పి.రెడ్డి ప్రియ, శ్రావణ్‌కుమార్, శాస్త్రవేత్త కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పర్ణశాల, నవంబర్ 8: పర్ణశాల సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9.00 నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

ప్రాజెక్టులోకి చేప పిల్లలు

చర్ల, నవంబర్ 8: తాలిపేరు ప్రాజెక్టులోకి 4,87,500 చేప పిల్లలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ శుక్రవారం వదిలారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మత్స్య సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతం

కొత్తగూడెం క్రైం, నవంబర్ 8 : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో తుపాకుల మోత మోగింది.. భద్రతాదళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన భీకరపోరులో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వివరాలిలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్–బాసగూడ–పామేడ్ అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారంతో భద్రతాదళాలు సంయుక్తంగా శుక్రవారం సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య సుమారు గంటన్నరపాటు భీకరపోరు జరిగినట్లు తెలుస్తోంది. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుకుంటూనే పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురుకాల్పుల్లో మృతిచెందిన ఇద్దరు మావోయిస్టులు మృతదేహాలతోపాటు, వారికి సంబంధించిన ఆయుధ, వస్తు సామగ్రిని భారీ మొత్తంలో జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువపడాల్సి ఉంది.

వైద్యులు సమయ పాలన పాటించాలి

రోగులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, పీవో

భద్రాచలం, నవంబర్ 8: భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు సమయ పాలన పాటించాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆయన శుక్రవారం ఐటీడీఏ పీవో రాహుల్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. రోగులను పరామర్శించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. సమస్యలను సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ నుంచి తెలుసుకున్నారు. వైద్యులతోపాటు సిబ్బంది 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్, పిల్లల సంరక్షణ కేంద్రం, ల్యాబ్‌లు, లేబర్ రూమ్‌లు, క్యాజువాలిటీ, మార్చురీ, ఆయుర్వేద వైద్యశాల ప్రాంతాలను పరిశీలించారు. ఆర్ఎంవో డాక్టర్ సంతోష్, వైద్యులు విజయరావు, శ్రీనిధి, ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలో భారీగా చేరికలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 8 : పేదలు, కర్షకులు, కార్మికుల పార్టీ సీపీఐ అని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో శుక్రవారం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణం నుంచి సుమారు 500మంది కూనంనేని సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 8: పట్టణంలోని వడ్డెర బజార్‌లో ముత్యాలమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. అమ్మవారికి అర్చకులు అర్చనలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

బీఆర్ఎస్ బాధ్యులకు సన్మానం

కన్వీనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పర్ణశాల, నవంబర్ 8: బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా, కోకన్వీనర్లుగా నియమితులైన కణితి రాముడు, జానీపాషాను నాయకులు శుక్రవారం సన్మానించారు. సాగి శ్రీనివాసరాజు, సోయం నరసింహారావు, జిలకర గంగరాజు, శీలం వెంకటేష్, సోడి రాజు పాల్గొన్నారు.

రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు శుక్రవారం సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మునగ సాగుతో లాభాలు అధికం

మునగ సాగును పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చంద్రశేఖర్

చండ్రుగొండ, నవంబర్ 8: రైతులు మునగ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందుకోవచ్చని జిల్లాపరిషత్ సీఈవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రావికంపాడు గ్రామంలో మునగ సాగును శుక్రవారం పరిశీలించారు. మునగ సాగుపై రైతుల్లో అవగాహన పెంచేందుకు గ్రామసభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఏపీవో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న డీఎస్పీ రెహమాన్

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 8: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ కోరారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మత్తు పదార్థాలతో జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. చెడు అలవాట్ల జోలికి వెళ్లవద్దన్నారు. ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని బంగరు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో వసతులకు వినతి

ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పినపాక, నవంబర్ 8: స్థానిక జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 8: మండలంలోని అబ్బుగూడెం, మర్రిగూడెం పంచాయతీ నర్సరీలను ఎంపీడీవో మహాలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఏపీవో ప్రమీల పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ

ఇల్లెందు, నవంబర్ 8: సీపీఐ–ఎంఎల్(ప్రజాపంథా) ఇల్లెందు ప్రాంత అమరవీరుల సంస్మరణ సభ శుక్రవారం స్థానిక చండ్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్‌లో జరిగింది. పార్టీ నాయకులు కెచ్చల రంగారెడ్డి, పాయం చిన్న చంద్రన్న, గుమ్మడి నర్సయ్య, చండ్ర అరుణ, ముద్ద భిక్షం, జగ్గన్న, ఈసం శంకర్ తదితరులు నివాళులర్పించారు.

చండ్రుగొండ, నవంబర్ 8: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో శుక్రవారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సీపీఐ–ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకుడు ఉమర్ పాల్గొన్నారు. అమరవీరులకు నివాళి అర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED HELPERS
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, నవంబర్ 8 : విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ లక్ష్మీనరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, విద్యానగర్, నందాతండా, హౌసింగ్ బోర్డు, రాందాస్‌తండా, చుంచుపల్లితండా, ఎన్‌కేనగర్, బదావత్‌తండా, బాబూక్యాంప్, రామాంజనేయకాలనీ, రాంనగర్, గాంధీనగర్, సారయ్యకాలనీ, వెంకటేశ్వరకాలనీ, ఇండస్ట్రీయల్ ఏరియా, పరిసర ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్వయం కృషితో ఆర్థికంగా స్థిరపడాలి

ప్రారంభిస్తున్న హరిప్రియ, లక్కినేని

టేకులపల్లి, నవంబర్ 8: యువత స్వయం కృషితో ఆర్థికంగా స్థిరపడాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ కోరారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గుగులోత్ కిషన్ ఏర్పాటు చేసిన హోటల్‌ను బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. యువత స్వయంకృషితో నలుగురికి ఉపాధి కల్పిస్తూ తాము ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. కిషన్‌కు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, బానోత్ రామానాయక్, కిషన్ నాయక్, జాలాది అప్పారావు, కృష్ణా నాయక్, బాలాజీనాయక్, నరేష్‌నాయక్, రవీందర్ నాయక్, వాసు, తావుర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో, ఏఈవోకు గాయాలు

దుమ్ముగూడెం, నవంబర్ 8: రోడ్డు ప్రమాదంలో ఏవో, ఏఈవో గాయపడ్డారు. మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్‌కుమార్, ఏఈవో హసీనా శుక్రవారం తమ విధులను ముగించుకుని ఆటోలో భద్రాచలం వెళ్తున్నారు. ఎటపాక సమీపంలో, కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ఏవో, ఏఈవో గాయపడ్డారు. అదే సమయంలో చర్ల నుంచి భద్రాచలం వెళ్తున్న ఎమ్మెల్యే డ్టార్ తెల్లం వెంకట్రావు, వారిద్దరినీ తన వాహనంలో ఎక్కించారు. తన సిబ్బంది ద్వారా భద్రాచలంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

ప్రదర్శన నిర్వహిస్తున్న సేవాలాల్ సేన

ఇల్లెందు రూరల్, నవంబర్ 8: మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రేట్లు పెంచడాన్ని నిరసిస్తూ సేవాలాల్ సేన కార్యకర్తలు శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. ముందుగా ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రవి రాథోడ్, భూక్యా శ్రీనునాయక్, జర్పుల రామచంద్రునాయక్, మంగీలాల్ నాయక్, బోడ రమేష్, లావుడ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎంఆర్‌పీఎస్ కమిటీ ఏర్పాటు

పట్టణ గౌరవ అధ్యక్షుడు మోసయ్యతో మేకల శ్యామ్ మాదిగ

ఇల్లెందు, నవంబర్ 8: టీఎంఆర్‌పీఎస్ ఇల్లెందు నియోజకవర్గ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ మాదిగ శుక్రవారం ప్రకటించారు. ఇల్లందు పట్టణ గౌరవాధ్యక్షుడిగా కోట మోసయ్య, యువసేన పట్టణ అధ్యక్షుడిగా మంతెన ప్రకాష్, ఇల్లెందు మండల అధ్యక్షుడిగా అంబోజి శశాంక్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శిగా కనకం రమణయ్యను నియమించారు.

ఏఐటీయుసీలో చేరిక

ఇల్లెందు, నవంబర్ 8: ఇల్లెందు సెగ్మెంట్ మిషన్ భగీరథ కార్మికులు ఏఐటీయూసీలో చేరినట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య చెప్పారు. ఇల్లెందులో శుక్రవారం బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మిషన్ భగీరథ కార్మికులు 60 మందికి ఎర్ర కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, కొరిమి సుందర్, మామిడి శ్రీనివాస్, అజయ్‌రెడ్డి, చింతా అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8: ట్రాక్టర్ ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని రామన్నగూడెం గ్రామస్తుడు నారం గంగరాజు(57), శుక్రవారం టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తుండగా ప్రధాన రహదారిపై వేగంగా వస్తున్న దుబ్బ ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన గంగరాజు, ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందాడు. ఆయన కుమార్తె స్వరూప ఫిర్యాదుతో, ట్రాక్టర్ డ్రైవరైన అశ్వారావుపేటలోని వడ్డెర బజార్‌కు చెందిన ఇరగదిండ్ల రాముపై కేసు నమోదైంది. ఎస్ఐ శివరామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట, నవంబర్ 8: మండలంలోని తిరుమలకుంట కాలనీ సమీపంలో కోడి పందేల స్థావరంపై ఎస్సై శివరామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం దాడి చేశారు. రూ.7,600, నాలుగు కోడి పుంజులు స్వాధీనపర్చుకున్నారు. ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

రేపు దుర్గాంబిక ఆలయం వన భోజనాలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8: మండలంలోని వేదాంతపురం గ్రామ సమీప అటవీప్రాంతంలోగల శ్రీవనదుర్గాంబిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వన భోజన కార్యక్రమం జరగనుంది. భక్తులంతా తరలిరావాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.

కుటుంబ సమగ్ర సర్వే పరిశీలన

బూర్గంపహాడ్, నవంబర్ 8: బూర్గంపహాడ్‌లో కుటుంబ సమగ్ర సర్వేను ఎంపీడీవో జమలారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఉపాధ్యాయులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616